
andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.8, కనిష్ఠం 21.6



కామారెడ్డి
జిల్లా వార్తలు

5

మంగళవారం 25 మార్చి 2025

సిద్దిరామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

భిక్కనూరు, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీసిద్దిరామేశ్వరాలయంలో సోమవారం స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా తీరొక్క పూలతో ఆలయ అర్చకులు అలంకరించారు. కాగా భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి కల్యాణం సందర్భంగా వచ్చిన ఒడి బియ్యంతో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



'కార్ అండ్ బైక్ రేస్' డ్రా కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్



కూపన్ల డ్రా తీస్తున్న నిజామాబాద్ అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్



మొదటి విజేతకు ఫోన్ ద్వారా సమాచారం అందజేస్తున్న దృశ్యం



విజేతను ప్రకటిస్తున్న కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రామోజీరావు

దమ్మున్న వార్తలు ఆంధ్రజ్యోతి ప్రత్యేకం

- నిక్కచ్చిగా కథనాలు రాస్తూ దూసుకెళ్తోంది..
- నిజామాబాద్ అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్
- 'ఆంధ్రజ్యోతి' ఎండీ వేమూరి రాధాకృష్ణ దేశభక్తి ఉన్న గొప్ప ప్రెస్ లీడర్
- కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రామోజీరావు
- అట్టహాసంగా 'కార్ అండ్ బైక్ రేస్' కూపన్ల డ్రా



కార్యక్రమంలో పాల్గొన్న పాఠకులు

మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది..

: తిరునగిరి వెంకట రమణ, ఎడపల్లి

'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన కూపన్ డ్రాలో నాకు మొదటి బహుమతి రావడం సంతోషంగా ఉంది. నేను పదేళ్లుగా ఆంధ్రజ్యోతి దినపత్రికను చదువుతున్నా. నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజలను చైతన్య పరుస్తున్న 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు.



మొదటి బహుమతి
తిరునగరి వెంకటరమణ
(ఎడపల్లి, నిజామాబాద్)

రెండో బహుమతి
నందాల రాంచందర్
(బాన్సువాడ, కామారెడ్డి)

మూడో బహుమతి
రహీమున్నీసా
(బోథ్, ఆదిలాబాద్)

డిచ్‌పల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): దమ్మున్న వార్తలు 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేకమని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) శివారులో గల యూనిట్ కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్' కూపన్ల డ్రా కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్, కిరణ్ కుమార్, అతిథులుగా కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ రామోజీరావు, డిచ్‌పల్లి ఎస్సై ఎండి షరీఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలాదిగా వచ్చిన కూపన్ల నుంచి మొదటి బహుమతి విజేతను అడిషనల్ కలెక్టర్ ఎంపిక చేశారు. జిల్లాలోని ఎడపల్లికి చెందిన తిరునగిరి వెంకటరమణ డ్రాలో మొదటి బహుమతి బైక్‌ను దక్కించుకోగా.. ఆయనకు అడిషనల్ కలెక్టర్ స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ప్రథమ బహుమతి విజేత వెంకట రమణ ఆనందానికి అవధులు లేవు. అదనపు కలెక్టర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ఏబీఎన్ దమ్మున్న ఛానల్ అని, దమ్మున్న వార్తలు 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేకత అన్నారు. నిజాయితీగా వార్తలు రాస్తూ పాఠకుల అభిమానాన్ని చూరగొంటుందన్నారు. అదే సమయంలో పాఠకులకు మరింత చేరువయ్యేందుకు 'ఆంధ్రజ్యోతి' ఇలాంటి 'కార్ అండ్ బైక్ రేస్' ద్వారా పాఠకుల మన్ననలు మరింత పొందేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే ప్రజల మన్ననలను పొందుతూ పత్రిక రంగంలో దూసుకెళ్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ దమ్మున్న పత్రికగా 'ఆంధ్రజ్యోతి'కి పేరు ఉందన్నారు. పాఠకులకు కూడా బహుమతులు ఇచ్చే గొప్ప సంప్రదాయాన్ని 'ఆంధ్రజ్యోతి' కొనసాగించడం అభినందనీయమన్నారు.



డ్రా తీస్తున్న పాఠకురాలు

మిగతా 7వ పేజీలో...



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న గొల్లపల్లి, రామారెడ్డి గ్రామాల రైతులు

చెరువు కాలువలను పునరుద్ధరించాలి

- అదనపు కలెక్టర్‌కు రైతుల వినతి

సదాశివనగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): పూడుకపోయిన కాలువలను పునరుద్ధరించి చెరువు నీటిని అందించి రామారెడ్డి మండలంలోని రైతులను ఆదుకోవాలని అదనపు కలెక్టర్ విక్టర్‌కు గొల్లపల్లి, రామారెడ్డి గ్రామాల రైతులు వినతిపత్రం అందించారు. రామారెడ్డి, గొల్లపల్లి గ్రామాల రైతులకు పూర్వం నుంచి సదాశివనగర్ మండల పరిధిలో ఉన్న అడ్లూర్‌ఎల్లారెడ్డి చెరువు నుంచి 360 ఎకరాలకు సాగు నీరే లేదని వారు ఈ సందర్భంగా తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి చెరువు నీటి విడుదల లేక కాలువలు పూడకపోవడంతో ఎల్లారెడ్డి చెరువు నీళ్ల రాక.. ఉన్న బోర్లు ఎండిపోయి పంటలు పండలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. చెరువు నీటి కాలువల్లో పూడిక తీసి పంటలు ఎండిపోకుండా నీరు అందేలా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లేష్, రాజయ్య, బాలరాజు, లింబాద్రి, నారాయణ, లింగం, బాలరాజు, మల్లేష్, రాజయ్య, ప్రశాంత్, బయ్యన్న, బాల నర్సింలు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద మున్సిపాలిటీగా ఆమోదం

బిచ్కుంద, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా ప్రజలు కలలగంటున్న బిచ్కుందను మున్సిపాలిటిగా ప్రభుత్వం ఆమోదం తెలుపడం సంతోషకరమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద బిచ్కుందను మున్సిపాలిటీగా ప్రభుత్వం ఆమోదించడంతో కాంగ్రెస్ శ్రేణులు టపాకాయాలు కాల్చి, స్వీట్స్ పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గంలో కేంద్రబిందువు అయిన బిచ్కుంద మున్సిపాలిటీగా మార్చాలని పలుమార్లు నివేదికల అందించడంతో ప్రభుత్వం స్పందించి మున్సిపాలిటిగా మార్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, సీనియర్ నాయకులు నౌషా నాయక్, అశోక్, హనుమంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



- బాటిళ్లలో సరాఫరా చేస్తున్న నీరు

మి(జ)నరల్ మాయ

- జిల్లాలో విచ్చలవిడిగా నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటు
- ప్రజా ఆరోగ్యానికి శాపంలా మారిన వైనం
- నీళ్లే కదా అని తాగితే రోగాల పాలు
- ఎక్కడా నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు
- అనుమతులు లేకుండా బహిరంగ గానే నీటి విక్రయాలు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులు

కామారెడ్డి టౌన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అనుమతులు లేకుండా మినరల్ వాటర్ పేరుతో జనరల్ వాటర్‌ను అమ్ముతున్నారు. విచ్చలవిడిగా నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నా.. స్థానిక సంస్థల అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా కొందరు వ్యాపారులు కాసులకు కక్కుర్తి పడుతూ సరికొత్త ఆలోచనలకు తెరలేపుతున్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు, గ్రామాలు, మున్సిపల్‌ల పరిధిలో అనుమతులు లేకున్నా.. గతంలో ఒకటి, రెండు నీటి శుద్ధి కేంద్రాలను నెలకొల్పి.. నీటి సరాఫరా చేపట్టిన కొందరు వ్యాపారులు ప్రస్తుతం కమీషన్ల రూపంలో గల్లికో నీటి ట్యాంకును ఏర్పాటు చేసి నీటిని సరాఫరా చేయడంతో పాటు ఆటోల ద్వారా శుభ్రత లేని నీటిని సరాఫరా చేస్తున్నారు. వీటిపై స్థానిక సంస్థల అధికారులు దృష్టి సారించకపోవడంతో పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లను బోరు మోటర్‌కే కనెక్ట్ చేసి ఫిల్టర్ నీరంటూ అమ్మకాలు జరుపుతున్నారు. ఇంతలా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరించడం గమనార్హం.

విచ్చలవిడిగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు

కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపల్ ప్రాంతంతో పాటు ఆయా మండల కేంద్రాలు, గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండానే ఇళ్లలోనే ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసుకొని నీటిని అమ్ముతున్నారనే విషయం జగమెరిగిన సత్యం. నీటిలో అత్యధికంగా టీడీఎస్ దాటితే అవి తాగడానికి పనికిరావు. కానీ ధనార్జనే ధ్యేయంగా ఆర్వో ప్లాంట్ల యజమానులు విచ్చలవిడిగా బోరు మోటార్లను వేస్తూ.. రివర్స్ ఆస్మోసిస్ పద్ధతిలో జలాలను శుభ్ర పరుస్తు జనాల కు విక్రయిస్తున్నారు. తప్పితే టీడీఎస్ ఏమేర ఉంటుందనే పరీక్షలు చేయా లనేది మాత్రం గాలికి వదిలేస్తున్నారు. ఒక లీటర్ నీటిలో 1500 పైచిలుకు టీడీఎస్ ఉంటుంది. దీన్ని శుద్ధి చేయాలంటే అంతకు రెండు రేట్లు నీరు వృధాగా పోతుంది. ప్లాంట్ల నిర్వాహకులు శుద్ధి చేసిన నీటిలో తొలగించిన టీడీఎస్ వృధా నీటితో కలిసి బయటకు వస్తుంది. అయితే ఈ నీటిని భూగర్భంలోకి పంపడం, డ్రైనేజీలకు కలపడం ప్రమాదకరం. ఈ వ్యర్థ నీటిని డ్రైబెడ్స్‌లో కేక్‌గా మార్చి పారబోయాలి. ఇలా చేయడానికి ప్లాంట్లు విశాలమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ మనకు కనిపిస్తున్న ఆర్వో ప్లాంట్లు ఇళ్ల మధ్యనే ఉంటాయి. అయినా అధికారులు మాత్రం ప్రజాఆరోగ్యంపై దృష్టి సారించకపోవడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వీటికి తోడు ఎలాగూ అధికారులు మావైపు రారు.. ఏ నీటిని విక్రయిస్తే ఏంటి? అనే ధోరణిలో ట్యాంకులలో రోజుల తరబడి నిల్వ ఉంచిన నీటిని సరఫరా చేస్తూ.. ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న కిడ్నీ సమస్యలలో ఈ నీటి శుద్ధి కేంద్రాల ప్రభావాలే ఎక్కువగా ఉంటున్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.




- అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఓ వాటర్‌ప్లాంట్

నిబంధనలు బేఖాతారు

వాస్తవానికి నీటి స్వచ్ఛతను కొలిచే టీడీఎస్(టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) దీని పరిమితి 1000 వరకే. ఇది దాటితే ఆ నీరు విషతుల్యం. ఈ స్థాయి దాటిన నీరు తాగితే మూత్రపిండాలు పాడవడం, జీర్ణవ్యవస్థ దెబ్బతినడం తాంటి ప్రమాదకర అనారోగ్య పరిస్థితులు తలెత్తుతాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. ఈ ప్రమాదాలకు మూల కారణం నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటవుతున్న నీటి శుద్ధి కేంద్రాలు (ఆర్వో పాంట్లు). వాడుక భాషలో చెప్పాలంటే వాటర్ ప్లాంట్లు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఈ ప్రైవేట్ నీటి శుద్ధి కేంద్రాలు సరాఫరా చేసే నీటి నాణ్యతను పరిశీలించే వ్యవస్థ మాత్రం జిల్లాలో కానరావడం లేదు. కనిసం ఆయా ప్రాంతాల్లో నెలకొంటున్న కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించే స్థానిక సంస్థల అధికారులు అటువైపు కన్నెతి చూడకపోవడంతో చాలామంది బోరు నీటినే పట్టేసి వినియోగదారులకు అనుమానం రాకుండా మితిమీరిన రసాయనాలు కలుపుతూ అవే మినరల్ వాటర్ అని అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధుల భారీన పడుతున్నా.. అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. ప్రస్తుతం కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలలో దాదాపు 300లకు పైగా నీటి శుద్ధి కేంద్రాలు ఈ రకంగానే నడుస్తున్నా.. అధికారులు మాత్రం ప్రజల ప్రాణాలకు ఎమైతే మాకేంటి అనే ధోరణి ప్రదర్శిస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

తనిఖీల దాఖలాలు లేవు

జిల్లాలో నీటి శుద్ధి కేంద్రాలు, ఇంటి వద్ద కమీషన్‌లకు అమ్మకాలు జరిపే ప్రదేశాలు, బోర్ల ద్వారా నీటిని ట్యాంకుల్లో నింపి రసాయనాలు కలిపి సరాఫరా చేసే కేంద్రాలు దాదాపు 500లకు పైనే ఉన్నాయంటే అర్థం చేసుకోవచ్చు. అధికారుల పట్టింపులేని తనంతో ఎవరూ పడితే వారు శుద్ధ జలం పేరుతో నీటి విక్రయాలు జరుపుతున్నారంటున్నారు. జిల్లా కేంద్రంలోనే నిర్లక్ష్యపు నీటి దందా జరుగుతున్నా.. పట్టించుకోవడం లేదంటే మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అయితే మొదటి నుంచి ఈ వ్యవహారం అంతా అధికారులకు తెలియకుండా జరుగుతుందా? అంటే అది మన అతి అమాయకత్వమే అవుతుంది. గతంలో ఎన్నోసార్లు వాటర్ ప్లాంట్లలోని డొల్లతనాన్ని ఆయా ప్రాంతాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకుపోయారు. అయినా అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతూ దాట వేస్తున్నారు. కానీ ఒక్కసారైనా అనుమతులు లేకుండా నీటి విక్రయాలు జరుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన అధికారులలో కదలిక వస్తేనే ముఖ్యందు ప్రజారోగ్యానికి భరోసా ఇచ్చిన వారవుతారనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.





ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

రేవంత్‌రెడ్డి ఫ్లయిడ్ మోడ్ సీఎం

- 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం సాధించిందేమీ లేదు : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బాన్సువాడలో ఇఫ్తార్ విందుకు హాజరు

బాన్సువాడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రేవంత్ రెడ్డి ఫ్లయిడ్ మోడ్ సీఎం అని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. రంజాన్ సందర్భంగా బాన్సువాడలోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్‌లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్‌తో కలిసి కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని, రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా?, ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా? అని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్‌ఎస్ వ్యతిరేకిస్తోందని, మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడడానికి బీఆర్‌ఎస్ ముందుంటుందని తేల్చి చెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్‌తో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్‌లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూ, ముస్లింల ఇళ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు. బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. రాష్ట్రంలోని పేదలందరికీ మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదన్నారు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణమని, మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్‌లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదన్నారు. ముస్లిం యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు అని వ్యాఖ్యానించారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈద్ ముబారక్ చెప్పేందుకు వస్తారని, మైనార్టీల బడ్జెట్ ఎందుకు ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని ఆయనను ప్రశ్నించండని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్న వారు బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్‌ఎస్ నాయకులు మొచ్చి గణేష్, సాయిబాబా, ఎజాజ్, రజాక్, సంపత్ గౌడ్, అయోషా ఫాతిమా, చాకలి సాయిలు, శివ సూరి, ఎండి అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

- **బీఆర్‌ఎస్ శ్రేణులంతా కలిసికట్టుగా ఉండాలి**

నిజాంసాగర్: బీఆర్‌ఎస్ శ్రేణులంత కలిసికట్టుగా ఉండాలని, రాబోయే రోజులు మనవేనని ఎమ్మెల్యే కవిత అన్నారు. సోమవారం ఆమె హైదరాబాద్ నుంచి బాన్సువాడలో జరిగే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి వెళుతుండగా మార్గమధ్యలో నిజాంసాగర్‌లోని నర్సింగ్‌రావు పల్లి చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై పార్టీ మండల నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. మాజీ సీడీసీ చైర్మన్, సీనియర్ నాయకులు దుర్గారెడ్డి ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు గైని విఠల్, మనోహర్, రమేష్ గౌడ్, రమేష్, సత్యనారాయణ, బేగరి రాజు, అంజయ్య, శ్రీకాంత్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, గోరే మియా, సాయిలు, సుభాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్‌లు నేరం : ఎస్పీ

కామారెడ్డి టౌన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరిత్యా నేరమని ఎస్పీ రాజేష్‌చంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైనందున చాలా మంది యువకులు మ్యాచ్ గెలుపు ఓటముల విషయంలో బెట్టింగ్ చేసే అవకాశం ఉందని ఇలా చేయడం వలన కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగి చివరకు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో ఏదైన మార్పులు ఉన్నాయా? గమనించి వారితో తరచూ మాట్లాడాలని తెలిపారు. లేదంటే డబ్బులు, ప్రాణాలు పోయే అవకాశం ఉందని తెలిపారు. సులభమార్గంలో అధిక డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్‌లైన్ బెట్టింగ్స్, ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ సైబర్ మోసగాళ్ల చేతిలో చిక్కి.. అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని పేర్కొన్నారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని తెలిపారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.34 (మంగళవారం సాయంత్రం)

సహర్ : 4.54 (బుధవారం ఉదయం)

దేవుడు (అల్లాహ్) మీ మొహాలను, మీవద్ద ఉన్న ఆస్తిపాస్తులను, ధన రాశులను, మీ దగ్గరున్న సంపదను చూడడు. మీలో ఉన్న దాతృత్వాన్ని గుణ గణాలను, సత్ప్రవర్తనను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటాడు.

మహనీయులను అవమానిస్తున్న కేంద్ర ప్రభుత్వం

● శాసన మండలి సభ్యుడు బల్మూరి వెంకట్



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న శాసన మండలి సభ్యుడు బల్మూరి వెంకట్

భీమ్‌గల్, మార్చి24(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవర్తిస్తుందని శాసన మండలి సభ్యుడు బల్మూరి వెంకట్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధింపజేసిన మహాత్మగాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌లను బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ అవమానిస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోదిరె స్వామి, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, పట్టణ అధ్యక్షుడు జెజె.నర్సయ్య, ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పర్స అనంతరావు, బీసీసెల్ అధ్యక్షుడు కోరాడి రాజు, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చరణ్‌గౌడ్, మల్లెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

● పాదయాత్రలు చేపట్టి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

ఏర్గట్ల: జైబాపు జైభీమ్ జైసంవిధాన్ పేరుతో గ్రామాల్లో పాదయాత్రలు చేపట్టి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏఐసీసీ అలాగే పీసీసీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోజైబాపు జైభీమ్ జైసంవిధాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేసి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమా ర్, టీజీఎండీసీ చైర్మన్ అనిల్, డీసీసీ ప్రెసిడెంట్ మానాల మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సోమదేవరెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శివన్నోల్ల శివకుమార్, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెంగంగాప్రసాద్, కమ్మర్‌పల్లి మార్కెట్‌కమిటీ డైరెక్టర్ కొరి పెల్లి లింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి



పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అశోక్

● జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

కోటగిరి, మార్చి24(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పూర్తి కాగానే విద్యార్థులు చదువుకు దూరం కావద్దని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఉన్నత చదువులు చదివి ఉజ్వల భవిష్యత్‌ను అందిపుచ్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సూచించారు. కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గణితంలో వంద మార్కులు సాధించే అంశంపై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ప్రా థమిక పాఠశాల విద్యార్థుల కోసం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పా టు చేసిన అర్టిఫియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ఆధారిత ఎఫ్‌ఎల్ ఎన్ ప్రగతిని పరిశీలించారు.అనంతరం ఎంఈవో కార్యాలయం తో పాటు కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన బిల్లులు, అపార్ ప్రగతి, పాఠశాల గ్రాంట్స్‌ల వినియోగంతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఉపా . ధ్యాయులు గణేష్, ఎంఆర్‌సీ సిబ్బంది ఈర్వంత్ రావు, భూపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నందిపేటలో తైబజార్ వేలం



నందిపేట తైబజార్ వేలం పాటలో పాల్గొన్న అధికారులు, వ్యాపారులు

నందిపేట, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు తైబజార్ వేలం పాట నిర్వహించారు.రూ.8.05లక్షల వద్ద ప్రారంభమైన తైబజార్ వేలం రూ.8.21లక్షల వద్ద నిలిచింది. దీంతో నవీపేట ప్రాంతానికి చెందిన వ్యాపారి షేక్ సలీం తైబజార్ మార్కెట్‌ను కైవసం చేసుకున్నారు. అలాగే రోజువారి మార్కెట్‌ను నందిపేట మండల కేంద్రానికి చెందిన గాండ్ల సంతోష్ రు.1.15లక్షలకు దక్కించుకున్నారు. దీంతో వేలం పాట పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. ఈ వేలం పాటలో మండల పంచాయతీ అధికారి లక్ష్మి ప్రసాద్, కార్యదర్శి డి మహిందర్, నాయకులు గాండ్ల నర్సాగౌడ్, నడ్కుడ శ్రీనివాస్, కొత్తూర్ భరత్, గాండ్ల సంతోష్, తాటికాయల సాగర్, కొత్తపేట రాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

● రేపు భీమ్‌గల్ తైబజార్ వేలం పాటు

భీమ్‌గల్, మార్చి24(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ తైబజార్ వేలం పాటను ఈనెల 26న నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘం 2025-26 సంవత్సరానికి గాను బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేలంపాట ఉంటుందన్నారు. తైబజార్ వేలం పాటలో పాల్గొనే వారు దరవత్తు రూ.5లక్షలు వాల్యూయేషన్ సర్టిఫికెట్ రూ.3లక్షల డీడీని కార్యాలయంలో ఉదయం 10గంటల లోపు అందజేయాలని అన్నారు. ఆసక్తి గల వారు వేలం పాట కార్యక్రమంలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన బోధన్ సబ్ కలెక్టర్

బోధన్‌రూరల్,మార్చి24(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో రుద్రూరు మండల కేంద్రంతో పాటు బోధన్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే వికలాంగ విద్యార్థులు ఉన్నట్లయితే వారికి కింది రూమ్‌లోనే ప్రత్యేక గదిలోనే ఏర్పాటు చేసి పరీక్ష రాసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, రుద్రూరు, బోధన్ మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులున్నారు.

● ఖుద్వాన్‌పూర్ బీసీ, ఎస్సీ హాస్టల్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

నంది పేట: మండలంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామం లో ఉన్న ప్రభుత్వ ఎస్సీ, బీసీ బాలుర హస్టల్‌లలో సోమవారం మండల ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో వేర్వేరుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ రెడ్డి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగామందు పంపిణీ చేశారు. ఆరోగ్యంకు సంబంధించి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, హస్టల్ సిబ్బంది ఉన్నారు.

● ఎస్ఎస్‌సీ సెంటర్ పరిశీలన

నందిపేట మండలంలోని ఖుద్వాన్‌పూర్‌లో ఉన్న పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ రెడ్డి పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వైద్య సదుపాయాలు అందిస్తున్నారా? లేదా అని ఆరా తీశారు. విద్యార్థులకు వాంతులు, విరేచనాలు, నీరసం వస్తే వెంటనే స్పందించాలని సిబ్బంది డాక్టర్ ప్రవీణ్ ఆదేశించారు.



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

● కోటగిరి పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన డీఈవో

కోటగిరి, మార్చి24(ఆంధ్రజ్యోతి): కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో సూపరిండెంట్‌లకు పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు పకడ్బందిగా కొనసాగుతున్నాయని డీఈవో తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించామన్నారు. ఆయన వెంట ఎంఈవో శ్రీనివాస్ రావు తదితరులున్నారు.

రేపటి నుంచి ఎడపల్లి రైల్వే గేటు మూసివేత



ఎడపల్లి రైల్వే గేటు

ఎడపల్లి, మార్చి24(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండల కేంద్రంలోని బోధన్- నిజామాబాద్ ప్రధాన రహదారిపై గల రైల్వే గేటును రేపటి నుంచి మూడు రోజుల పాటు మూసివేస్తున్నట్లు సోమవారం దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ నాగభూషణంచారి తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు మరమ్మతులు చేడుతున్న దృష్ట్యా 26 వతేదీన ఉదయం 6 గంటలకు రైల్వే గేటు మూసి వేయబడుతుందని ఆయన తెలిపారు. బోధన్- నిజామాబాద్ వెళ్లే వారు సాటాపూర్ గేట్, ఏఆర్పీ క్యాంపు, అంబం గ్రామాల మార్గం గుండా వెళ్లాలని ఆయన సూచించారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

భగీరథ నీరు వృథా

డొంకేశ్వర్,మార్చి24(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు పక్కన మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ లీకేజీ అవుతుంది. ఒక్క బోరుబావి ఎత్తిపోసే తాగునీరు వృదాగా పోతుంది.కమన్ పక్కన లీకైజై నీరంత కెనాల్ లో కలుస్తుంది. అలాగే పోస్టాఫీస్ సమీపంలో ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉంది. భగీరథ పైప్‌లైన్‌వాల్ నుంచి లీకేజీతో నీరువృధాగా పోతుంది. భగీ రథ ఏఈప్రమోద్ దృష్టికి తీసుకువెళ్ళగా మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

వర్ని,మార్చి24(ఆంధ్రజ్యోతి): వర్ని మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి ఘర్షణలకు పాల్పడిన రెండు వర్గాలపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. అర్ధరాత్రి వేళ కర్రలు, కత్తులతో పరస్పరం దాడులకు దిగారని చెప్పారు. సమాచారం అందుకుని పోలీసు బలగాలతో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చామని చెప్పారు. 21 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

రైతు జేఏసీ నాయకుల అరెస్టు



రైతు జేఏసీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

ఆర్మూర్‌టౌన్,మార్చి24 (ఆంధ్రజ్యోతి):పట్టణంలోని స్థానిక పోలీసులు రైతు జేఏసీ నాయకులు ఇట్టెడి లింగారెడ్డితో పాటు పలువురిని ముందస్తు అరెస్టు చేశారు. జగిత్యాల రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం చలోఅసెంబ్లీకి పిలుపు నివ్వడంతో మద్దతుగా బయలుదేరుతున్న రైతుజేఏసీ నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల రుణ మాఫీ, రైతు భరోసాతో పాటు, పం డించిన పంటకు బోనస్‌ను కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టు లతో ఉద్యమం ఆగదని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు ఉద్యమాలు చేస్తునే ఉంటామని రైతు జేఏసీ నాయకుడు ఇట్టెడి లింగారెడ్డి తెలిపారు.

● రైతులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

వేల్పూర్:ఆర్మూర్ డివిజన్ రైతు జేఏసీ పిలుపు మేరకు చలోఅసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న వేల్పూర్ మండల రైతులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. కేంద్ర ప్రభుత్వం పసుపునకు ఎంఎస్‌పీ ధర రూ.16వేలు ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిగా చేయాలని, రైతు భరోసా పూర్తిగా చెల్లించాలని, ప్రభుత్వం పసుపుకు ఇస్తామన్న రూ.12వేల బోనస్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

● ముప్కాల్‌లో ముందస్తు అరెస్టు

ముప్కాల్: రైతుల సంఘాల పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడిలో పాల్గొనేందుకు ముప్కాల్ మండలం నుంచి వెళ్లే రైతులను ముందస్తు అరెస్టు చేసినట్టు ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రైతు సంఘాలు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళకుండా పోలీసులు ముందస్తుగా రైతులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. అనంతరం రైతులను పుసికత్తుపై వారిని విడుదల చేసినట్టు ఎస్సై రజనీకాంత్ తెలిపారు. అరెస్టు అయిన వారిలో నిమ్మల శ్రీనివాస్, గడ్డం సంతోష్‌లు ఉన్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

ఏర్గట్ల, మార్చి 24(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో సోమవారం మండల సమాఖ్యలో మహిళలకు మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సును నిర్వహించారు. అం దులో భాగంగా ఏపీఎం శ్యామ్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాపై మండలం లోని అన్ని గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భౌతిక రూపంలోనే కాకుండా సైబర్‌లో కూడా మహిళలపై దాడులు జరుగుతున్నాయని, సోషల్ మీడి యాలో మహిళలు వేధింపులకు గురవుతున్నారని అన్నారు. సైబర్ నేరాలు జరిగిన 1930 సైబర్ క్రైమ్ నెంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని మహిళలకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు వసంత, సీసీలు సంతోష్, నవీన్, సుప్రియ, గ్రామ సంఘాల అధ్యక్షుడు పాల్గొన్నారు.

గంగాసారంలో చలివేంద్రం ఏర్పాటు

డొంకేశ్వర్, మార్చి24(ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలంలోని గంగాసారం గ్రామంలో బస్టాండ్ వద్ద జీపీ ఆధ్వర్యంలో సోమవారం రోజుచలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రధాన రోడ్డు మార్గం కావడంతో నిత్యం ప్రజలతో రద్దీ ఉంటుంది. వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి మోహన్ తెలిపారు. బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

● బడాభీమ్‌గల్, పల్లికొండలో చలివేంద్రం ఏర్పాటు

భీమ్‌గల్‌రూరల్: మండలంలోని బడాభీమ్‌గల్, పల్లికొండ గ్రామాల్లో సోమవారం గ్రామపంచాయతీల ద్వారా ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జావిద్‌అలీ, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు రజిత, రామ్మోహన్, కారోబార్లు, మహిళ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కల్లూర్‌లో నివాసపు ఇల్లు దగ్ధం

● సుమారు రూ.3 లక్షల ఆస్తినష్టం

కోటగిరి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో సోమవారం బీర్కూర్ భారతికి చెందిన నివాసపు ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు 3లక్షల ఆస్తినష్టం సంభవించింది. బీర్కూర్ భారతి, గంగారాంలు ఇంటికి తాళం వేసి కూలీ పనులకు వెళ్లారు. ఇంట్లో ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ సంభవించి ఇల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో లక్షన్నర నగదు కాలి బూడిదైంది. ఇంట్లో వంట సామగ్రి, బీరువా, బట్టలు దగ్ధం కావడంతో బాధిత కుటుంబం నిరాశ్రయులయ్యారు. సంఘటన స్థలాన్ని పొతంగల్ ఆర్ఐ నాగేశ్వర్ రావు సందర్శించి పంచనామా నిర్వహించారు.

రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

బోధన్‌రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పెంటాకలాన్ సొసైటీ చైర్మన్ రాజారెడ్డి అన్నారు. సోమవారం పెంటాకలాన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెగడాపల్లి, భూలక్ష్మీక్యాంప్, బర్దీపూర్, అంబం, లంగ్డాపూర్, పెంటాకలాన్ ఆయా గ్రామాల రైతులు, సొసైటీ సెక్రెటరీ బాబా, ఏఈవో సరోజ, వైస్ చైర్మన్ శివకుమార్, డైరెక్టర్లు లక్ష్మయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

● సహకార సంఘం ఆధ్వర్యంలో మహాజన సభ

పెంటాకలాన్ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం మహజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు రాజారెడ్డి అధ్యక్షతన మహజన సభ నిర్వహించారు. రైతులందరికీ 500 రూపాయల బోనస్ వర్తింపజేసేలా రైతు భరోసా 5ఎకరాలకు పైన ఉన్న వారికి కూడా ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ తాళ్ల రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు రమణ, బోయి లక్ష్మయ్య, సాయిరెడ్డి, ఏవో సరోజ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్, మాజీ ఎంపీపీ దండు పీరయ్య, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన అర్గుల్ గ్రామస్థులు

జక్రాన్‌పల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్ గ్రామంలో యజ్ఞ జూనియర్ కాలేజీ పేరుతో సొసైటీని ఏర్పాటు చేసి అనుమతి పొంది సర్వేనెంబర్‌లో 291లో ఐదెకరాల ప్రభుత్వ భూమిని కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు అర్గుల్ గ్రామస్థులు విన్నవించారు. సోమవారం కలెక్టరేట్‌కు అర్గుల్ గ్రామస్థులు తరలివెళ్లారు. అనంతరం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును కలిసి విషయాన్ని కలెక్టర్‌కు విన్నవించారు. గ్రామస్థులు ఇంటర్మీడియేట్ బోర్డుకు వెళ్లి యజ్ఞ జూనియర్ కాలేజీ పేరుతో అర్గుల్ సురేష్ ఏమైన అనుమతి పొందారా అని సమాచారం కోరగా ఈ పేరుతో ఏలాంటి అనుమతులు లేవని కాలేజీలు నడుస్తలేవని రాతపూర్వకమైన సమాచారాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ ప్రతిని కలెక్టర్‌కు అందజేశామని గ్రామస్థులు తెలిపారు. యజ్ఞ కాలేజీ పేరిట ఐదు ఎకరాల భూమిని రద్దు చేసి గ్రామ సమిష్టి అవసరాలకు కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధి బృందం సభ్యులు మధుసూదన్‌రెడ్డి, మేకల రమేష్, బి.దేవరాం ఉన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ● వివిధ ప్రాంతాల నుంచి మొత్తం మొత్తం 131 అర్జీలు ● పాల్గొన్న ఆయా శాఖల అధికారులు



● ప్రజల నుంచి అర్జీలను తీసుకుంటున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 131 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు 20370 అర్జీలు రాగా ఆయా అధికారులు పరిశీలించి 19567 అర్జీలను పరిష్కరించడం, చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 803 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వచ్చేవారంలోగా పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి డిస్పోజ్ చేయాలని తహసీల్దార్‌లు, ఆర్‌డీఓలను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉంటే వెంటనే మార్కవుట్ ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు పర్యవేక్షించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ రేషన్‌కార్డుల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఆర్ఐ ద్వారా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వాటిని ఎంపీడీఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్‌లు విచారణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్ పాల్గొన్నారు.

● మొరం అక్రమ తవ్వకాలను అరికట్టాలి

జిల్లాలో మొరం అక్రమ తవ్వకాలను అరికట్టాలని సీపీఎం నాయకులు వెంకట్‌గౌడ్, కొత్త నర్సింలు ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. ఇప్పటికే భూగర్భ జలాల అడుగంటిపోయాయని అనుమతులు లేకుండా నడుపుతున్న వారిపై క్రిమినల్ కేసు నమోదుచేసి అరెస్ట్ చేయాలన్నారు. ప్రధానంగా బిక్కనూరు, మాచారెడ్డి, రాజంపేట, బాన్సువాడ, ఎల్లారెడ్డి, దోమకొండ మండలాల్లో ఈ దందా జోరుగా సాగుతుందని తెలిపారు.

'ఆదివాసీ కార్పొరేటర్‌పై ఎమ్మెల్యే అవమానకరంగా మాట్లాడడం సిగ్గుచేటు'

కామారెడ్డిటౌన్,మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి ఒక ఆదివాసీ కార్పొరేటర్ శ్రీమతి సుజాతను అవమానపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటని ఆదివాసి కాంగ్రెస్‌పార్టీ కామారెడ్డి చైర్మన్ రాణాప్రతాప్‌రాథోడ్, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సునావత్ గణేష్‌నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసి బిడ్డ కార్పొరేటర్ సుజాతపై ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. సుధీర్‌రెడ్డి లాంటి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని కుల అహం భావంతో, స్త్రీల పట్ల చులకన భావంతో మగ దురంహకారంలో వ్యవహరిస్తున్న ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చట్టపరంగా, రాజ్యాంగ బద్ధంగా సుదీర్‌రెడ్డి చేసిన తప్పులకు వ్యతిరేకంగా అన్ని రకాలుగా పోరాటం చేసి సుజాత కుటుంబానికి అండగా నిలబడతామని తెలిపారు. త్వరలోనే జాతీయ ఎస్‌టీ కమిషన్ వద్దకు వెళ్లి కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌నాయక్, గణేష్‌నాయక్, బద్రినాయక్, లాలూనాయక్, సతీష్‌నాయక్, మాన్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విశ్వనాథ్

బోధన్‌రూరల్,మార్చి24(ఆంధ్రజ్యోతి): బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విశ్వనాథ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆసిఫాబాద్ డిపో నుండి బోధన్‌కు ఆయన బదిలీపై వచ్చారు. ఇక్కడ డీఎంగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ కరీంనగర్-2 డిపోకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.

రూ.లక్షా 3వేల 58 ముప్కాల్ తైబజార్ వేలం

ముప్కాల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్‌లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రోజువారి వారసంతను రూ.లక్ష 3వేల 58లకు బోట్ల చిన్న రాజన్న వేలం పాట పాడి కైవసం చేసుకున్నట్టు పంచాయతీ సెక్రెటరీ మల్లేష్‌యాదవ్ తెలిపారు. అదే విధంగా గ్రామ పంచాయతీ రెండు మడిగెలను వేలంపాటకు ఎవరు రాకపోవడంతో తాత్కాలికంగా నిలిపివేసినట్టు ఆయన తెలిపారు.

ఐఏఎస్‌కు ఎంపికైన వేల్పూర్ వాసి అక్షయ్‌దీపక్



అక్షయ్ దీపక్

వేల్పూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన దీపక్ కుమారుడు అక్షయ్ దీపక్ ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. అక్షయ్ దీపక్ ఇటీవల ఐఏఎస్‌కు ఎంపికై ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు అలార్ట్ చేయబడి ము స్సోరిలో శిక్షణ పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అక్షయ్ తండ్రి దీపక్‌ను సోమవారం తన చిన్ననాటి మిత్రులు, క్లాస్‌మెంట్స్ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రాధాకిషన్ మాట్లాడుతూ దీపక్ కుమారుడు అక్షయ్ దీపక్ ఐఏఎస్‌కు ఎంపిక కావడం వేల్పూర్ గ్రామానికి ఎంతో గర్వకారణ మన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు జిల్లా బీసీ వేల్పూర్ అధికారి సుధాకర్, తెలంగాణ విశ్వ విద్యాలయం మాజీ ఈసీ మెంబర్ గంగాధర్‌గౌడ్, వ్యాపార వేత్త రవీం ధర్, రిటైర్డు గిరిరాజ కళాశాల ప్రొఫెసర్ రాకేష్‌చంద్ర, రిటైర్డు జాతీయ ఉపాధ్యాయుడు సి.ప్రకాష్, ఉపాధ్యాయులు గుమ్మల గంగాధర్, పిల్లమారి సుధీర్, దివాకర్‌శర్మ పాల్గొన్నారు.

స్టేషన్ ఏరియాలో పట్ట పగలు చోరీ

నవీపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్టేషన్ ఏరియాలో సోమవారం ఓ ఇంట్లో పట్టపగలు చోరీ జరిగిందని స్థానికులు తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డులో పలారం గంగామణి అనే 90సంవత్సరాలు వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తుంది. ఆమెకు ఇద్దరు కుమారులు కాగా ఒకరు స్థానిక రైల్వేగేట్ సమీపంలో, మరొకరు నవీపేటలోని సుభాష్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గంగామణి ఆదివారం తన ఇంటికి తాళం వేసి జగిత్యాలలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. సోమవారం మధ్యాహ్నం సుమారు 12గంటల సమయంలో గుర్తు తెలియని దొంగ ఇంటి తాళాన్ని పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు. ఇంటి లోపల ఉన్న సామాన్లను చిందర వందర చేయడంతో పాటు బీరువాలో ఉన్న తులం బంగారం, వృద్ధాప్య పింఛన్‌కు సంబంధించిన 4,500రూపాయల నగదును దొంగ ఎత్తుకెళ్లాడు. ఇదే సమయంలో ఇంటి నుంచి దొంగ పారిపోతుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఎస్ఐ వినయ్‌ని వివరణ కోరగా దొంగతనానికి సంబంధించి విచారణ జరుపుతున్నామని అన్నారు.

స్థలం కబ్జాపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

బీర్కూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): స్థలం కబ్జాపై సోమవారం బీర్కూర్ మం డల కేంద్రానికి చెందిన ఆరె కటిక సంఘం సభ్యులు తహసీల్దార్ లతకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆరె కటిక సంఘం సభ్యులు మాట్లాడుతూ 2016లో బీర్కూర్ గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు అధికారులతో కలిసి ఆరే కటిక సముదాయానికి దుకాణాలను నడుపుకోవడానికి గ్రామంలో కొద్ది మేరా ఖాళీ స్థలం కేటాయించారని తెలిపారు. అప్పటి నుంచి ఆ ఖాళీ స్థలంలో దుకాణాలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. వెంటనే అధికారులు స్పందించి తమ స్థలం తమకు ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

24 గంటల్లో 40 సంవత్సరాల సమస్యలను పరిష్కరించిన ఏకైక ఎమ్మెల్యే.. మదన్ మోహన్

రామారెడ్డి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారం మేరకు సోమవారం రామారెడ్డి మండల పరిధిలోని 350 వ్యవసాయ ఎకరాల భూములు 150 రైతుల కుటుంబాలకు సంబంధించిన సదస్సు సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు ఆయకట్టు గ్రామాలు ఇస్రోవాడి, గొల్లపల్లి, రామారెడ్డి మండల కేంద్రం మీదుగా వచ్చే కాలువ పూనరుద్ధరణ కోసం తన సొంత నిధులతో కాలువ పూడికలు తీపించడం జరిగింది. వారి పంట సాగు చేస్తున్న పంట పోయి చాలా నష్టం జరుగుతుందని రైతులు శనివారం హైదరాబాద్ వెళ్లి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును కోరగా సమస్యలను తెలుసుకొని సోమవారం సొంత నిధులతో సొంత డబ్బులతో కాలువ నిర్మూలన పనులను చేపట్టినందుకు రైతుల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి విండో ఉపాధ్యక్షుడు, రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన అమ్ముల పశుపతి, రైతులు రాజయ్య, రమేష్, రవి, లింగం, ప్రసాద్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కుర్చీలు, ప్యాడ్ల విరాళం

బాన్సువాడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలోని గ్రంథాలయానికి సోమవారం భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో గల తాత్కాలిక గ్రంథాలయంలో విద్యార్థుల కోసం చదువుకోవడానికి అనుకూలంగా ఉండే 20 కుర్చీలు, 20 ప్యాడ్‌లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తుప్తి శివప్రసాద్, సీనియర్ నాయకులు ర్యాల మోహన్ రెడ్డి, అర్సపల్లి సాయిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ దావుగారి డాకయ్య, మాజీ మండల అధ్యక్షులు ముత్యాల సాయిబాబా, బీర్కూరు మండల అధ్యక్షులు హాయ్ కిరణ్, రాజాసింగ్, ప్రధాన కార్యదర్శి బోడ లక్ష్మణ్, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాంపల్లి శ్యామ్ కుమార్‌లు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య సభ్యులు సక్రమంగా పుస్తక నిర్వహణ చేసుకోవాలి

రాజంపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని మహిళ సమాఖ్యలో సమావేశం నిర్వహించినట్లు ఏపీఎం సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సంఘాల పరిధిలో గల చిన్నసంఘాలు సక్రమంగా సమావేశాలు నిర్వహించి పుస్తక నిర్వహణ చేసుకోవాలని, సంఘం నుంచి తీసుకునే ప్రతి అప్పు కూడా ఆదాయ అభివృద్ధికి వినియోగిం చాలని తెలిపారు. ఎవరైన మొండి బకాయిగా ఉన్న వారి నుంచి రికవరి చేయించాలని మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా చిన్నసంఘసభ్యులకు రెండు లక్షల బ్యాంకు అప్పు నిలువ ఉన్నవారికి లోన్‌బీమా,సంఘంలో ఉన్న ప్రతీ ఒక్క సభ్యురాలికి ప్రమాద భీమా కూడా ఉందన్నారు. సంఘంలో లేని సభ్యులను సంఘంలో చేర్పించడం, న్యూఎంటర్‌ప్రైజేస్ పెరటి కోళ్ల పెంపకం, చేపల పెంపకం, గేదెల కొనుగోలు గురించి తెలిపారు. బ్యాంకు లింకేజీ 2024-25 సంవత్సరానికి 411 సంఘాలు, 27 కోట్ల 6లక్షల ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, సీసీలు శ్రీనివాస్, సాయిలు,బాగయ్య, రమేష్‌స్వామి, అకౌంటెంట్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన పాఠకులు





'కార్ అండ్ బైక్ రేస్' కూపన్ల నుంచి మూడో బహుమతి విజేతను ప్రకటిస్తున్న డిచ్‌పల్లి ఎస్సై ఎండి షరీఫ్



కన్సోలేషన్ విజేతను ప్రకటిస్తున్న పాఠకులు



రెండో బహుమతి కూపన్ తీస్తున్న కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రామోజీరావు



దమ్మున్న వార్తలు ఆంధ్రజ్యోతి ప్రత్యేకం

● అట్టహాసంగా కార్ అండ్ బైక్ రేస్ డ్రా

(5వ పేజీ తరువాయి)

ఆ తర్వాత కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రామోజీరావు ద్వితీయ బహుమతి విజేతను ఎంపిక చేశారు. రెండో బహుమతి కూపన్ తీయగా.. కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన నందాల రాంచందర్ ద్వితీయ బహుమతిగా రిఫ్రిజిరేటర్ గెలుపొందారు. దీంతో రాంచందర్‌కు రామోజీరావు ఫోన్ చేసి.. విజేతగా నిలిచినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామోజీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను తమ సమస్యగా భావించి ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో 'ఆంధ్రజ్యోతి' ముందు వరుసలో ఉందన్నారు. ఎంతో మంది తమ సమస్యలను 'ఆంధ్రజ్యోతి' పత్రికకు చెప్పుకుంటే పరిష్కారం అవుతాయని భావిస్తున్నారని.. అది చాలా గొప్ప విషయమన్నారు. చిన్న సమస్య అయినా పెద్ద సమస్య అయినా దాన్ని పరిష్కరించడంలో సంస్థ కృషి గొప్పదన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించడంలో సంస్థ కృషి ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. దేశానికి ఇలాంటి పత్రికలు ఎంతో అవసరమన్నారు. పాఠకులను కూడా తమ కుటుంబ సభ్యులుగా భావించి వారికి కూడా బహుమతులు అందజేయాలనే గొప్ప మనస్సు 'ఆంధ్రజ్యోతి'ది అని అన్నారు. పది మందికి ఉపయోగపడే విధంగా ఆంధ్రజ్యోతి పత్రికను నిర్వహిస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. 'ఆంధ్రజ్యోతి' ఎండీ వేమూరి రాధాకృష్ణ దేశభక్తి ఉన్న గొప్ప ప్రెస్ లీడర్ అని కొనియాడారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా.. 'ఆంధ్రజ్యోతి' మాకు తోడు ఉందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పిస్తున్నారని, ఇది చాలా గొప్ప విషయమని రామోజీ అన్నారు. ఆ తర్వాత డిచ్‌పల్లి ఎస్సై ఎండి షరీఫ్ కూపన్ తీసి మూడవ బహుమతి విజేతను ఎంపిక చేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్‌కు చెందిన రహీమున్నీసాకు తృతీయ బహుమతిగా టీవీ గెలుపొందగా.. ఆమెకు ఎస్సై ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రహీమున్నీసా 'ఆంధ్రజ్యోతి' యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ తర్వాత పాఠకుల సమక్షంలో 100 కన్సోలేషన్ బహుమతుల కూపన్లు తీసి.. విజేతలను ఎంపిక చేశారు. ఫోన్ ద్వారా ఎంపికైన విజేతలకు సమాచారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ నల్ల తిరుపతిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జీ గుడ్ల సంజీవ్ కుమార్, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ మార్క భాస్కర్, యాడ్స్ అసిస్టెంట్ మేనేజర్ రాజేశ్వర్, కామారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ ప్రశాంత్, నిజామాబాద్ ఆర్సీ ఇన్‌చార్జీ బి. ఆంజనేయులు, సంస్థకు సంబంధించిన వివిధ విభాగాల సిబ్బందితో పాటు పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చాలా ఆనందంగా ఉంది..

• నందల రాంచందర్, విశ్రాంత ఉపాధ్యాయులు
(రెండో బహుమతి విజేత, బాన్సువాడ)



'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్‌లో రెండో బహుమతి దక్కినందుకు చాలా ఆనందంగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా 'ఆంధ్రజ్యోతి' పత్రికను క్రమం తప్పకుండా చదువుతున్నాను. వార్తా కథనాలు, ఎడిటోరియల్స్ బాగుంటాయి. అందుకే నేను ఎప్పుడూ 'ఆంధ్రజ్యోతి'కి అభిమానినే..

కార్ అండ్ బైక్ రేస్ కన్సోలేషన్ విజేతలు 100 మంది వీరే..

01. సి. రాజారాం, ఆర్మూర్. 9848133199
02. శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయం, గాంధారి. 9000219108
03. గాజ రాజు, బోధన్. 9951256880
04. వై. రాజ్ కుమార్, బిచ్కుంద. 9908929765
05. డి.రాజు, బీర్కూర్. 9849200057
06. బి. మౌనిక, ఆదిలాబాద్. 9908171441
07. మిద్దె లక్ష్మీ, కామారెడ్డి. 9652084480
08. కె. వసుంధర, నిజామాబాద్. 8522931669
09. బెజుగాం కిష్టయ్య, బాన్సువాడ. 9948084224
10. కె.రామగిరి శర్మ, భిక్కనూర్. 9440036633
11. రేఖ శ్రీనివాస్, డిచ్‌పల్లి. 8801408143
12. షేక్ అర్బజ్‌పాషా, నిర్మల్. 9908099580
13. గునకల నాగమణి, సిరికొండ. 9848994872
14. ఏ. రుషికేష్, నిజామాబాద్. 9493276008
15. డి. ప్రవీల, నిజామాబాద్. 9441266668
16. మూడ లహరి, నిజామాబాద్. 7842984899
17. ఎం. అరుణ్, కామారెడ్డి. 9492739007
18. జి. లక్ష్మణ్, నిజామాబాద్. 7081234299
19. కె. ఉషా, కామారెడ్డి. 9666822783
20. డి. అక్షిత, నిజామాబాద్. 9649181987
21. జి. శివరాజ్, నిజామాబాద్. 8897877607
22. వి. లక్ష్మీకాంత్‌రావు, ఎడపల్లి. 9848965458
23. టి. సావిత్రి, గాంధారి. 8500828377
24. ఆర్. సంగీత, నిజామాబాద్. 7013903466
25. ఎ. లక్ష్మీ, సిరికొండ. 8106458777
26. బి. గణేష్, నిజామాబాద్. 9949821987
27. పి. శిరీష, నిజామాబాద్. 8686184646
28. వై. ప్రేమ్ కుమార్, వర్ని. 7780276479
29. టి. తరిణి, నిజామాబాద్. 9494877980
30. ఎం. ప్రవీణ్, బోథ్. 9441994653
31. ఎం. అశోక్ కుమార్, కామారెడ్డి. 8186801108
32. ఆర్. రమేష్ చారి, బాన్సువాడ. 9676122624
33. టి. దివ్య, గాంధారి. 9390094044
34. టి. ప్రశాంత్, డిచ్‌పల్లి. 7997942213
35. ఎ. రేఖ, రుద్రూర్. 9491177932
36. డి. సోన్, దోమకొండ. 9912320323
37. కె. శరత్ కుమార్, మిర్జాపూర్. 9542122542
38. యల్. రామాగౌడ్, అంబం(ఆర్) 9177864062
39. బానాల రాజశేఖర్, కామారెడ్డి. 9440557891
40. సీహెచ్. హర్షిత్, నిజామాబాద్. 9441038482
41. జి. గిరీశం, మోస్రా. 7675040400
42. వి. నగేష్, భీమ్‌గల్. 9542568795
43. ఆర్. శ్రీహరి, రెడ్డిపేట్. 7848867144
44. ఆర్. సంజన, భీమ్‌గల్. 9640366112
45. వి. పద్మజ, బోధన్. 9440442246
46. పెరుక నిహాల్, కామారెడ్డి. 8317625984
47. జి. శ్రీకర్, నిజామాబాద్, 9133201060
48. రెబ్బ నరేష్, ధర్పల్లి. 9441736352
49. ఎం. సాయగౌడ్, గర్గుల్. 9440071899
50. కొత్తింటి విశాల్‌రెడ్డి, ధర్పల్లి. 9912110028
51. కె. జగన్నాథం, నిజామాబాద్. 9640216661
52. బి. భోజన్న, దేగాం. 9848754505
53. డి. సత్యం, మెండోరా. 9550696697
54. ఆర్. పరశురాం, డిచ్‌పల్లి. 9394471935
55. సీహెచ్. గంగాకిషన్, నందిపేట్. 9848981102
56. పి. సాయరెడ్డి, నిర్మల్. 9666963574
57. జె. రఘు, గాంధారి. 8978324765
58. పి. అంజలి, నిజామాబాద్. 8074162584
59. ఆర్. రమేష్ గౌడ్, నిజామాబాద్. 9392223399
60. పి. సందీప్, నిజామాబాద్. 9441926477
61. ఎం.సాయిచరణ్, నిజామాబాద్. 9666764832
62. కె. నర్సింహారెడ్డి, కామారెడ్డి. 9948144025
63. జి. కృష్ణమూర్తి, భిక్కనూర్. 9133215005
64. సీహెచ్. హరీష్, నిజామాబాద్. 9059609993
65. సీహెచ్. రాజేశ్వరి, నిజామాబాద్. 7799992020
66. కె. నరేష్, పాల్వంచ. 8465025913
67. ఎన్. మోహన్‌రెడ్డి, వన్నెల్(బి). 9441861911
68. ఆకుల నారాయణ, కామారెడ్డి. 9440222032
69. ఎండి ఇనాయతుల్లా, పాల్వంచ. 9618207186
70. బి. నివేదిత, నిజామాబాద్. 9493292668
71. ఎం. నరేష్, బోథ్. 9440493385
72. బి. ప్రభాకర్‌రావు, బోర్గాం(పి). 9912192292
73. జి. రఘువీర్, నిజామాబాద్. 9705308760
74. శ్రీగాద రాజేందర్, దోమకొండ. 9912540690
75. మైలారం సురేష్, భిక్కనూర్. 9032998186
76. బడాల లక్ష్మీ చిన్నవాల్గోట్. 9912433246
77. సర్ల రాధాకృష్ణ, నవీపేట్. 9490299439
78. బీస భూమయ్య, నిజామాబాద్. 9490403566
79. బండ స్వప్న, నిజామాబాద్. 9293133105
80. దారం గంగాధర్, నిజామాబాద్. 9848384777
81. ఎంఎన్. వినోద్, మంథని. 9948214187
82. జి. ప్రణయ్, యానంపల్లి. 9959590371
83. యు.సత్యనారాయణ గౌడ్, మాక్లూర్. 8309363055
84. బి. భార్గవి, అంకాపూర్. 9951998289
85. ఓరుగంటి అక్షయ్, ఆర్మూర్. 8885395406
86. అనగంటి రమ్య, ఉట్నూర్. 7093311524
87. తోట సంధ్యారాణి, ఆర్మూర్. 7337429137
88. వి. రాంరెడ్డి, కామారెడ్డి. 9948826484
89. పత్రి బాలకిషన్, భీమ్‌గల్. 8897456404
90. డి. మంజుల, ఆర్మూర్. 9491741445
91. జి. శ్రీనివాస్, పాల్వంచ. 9949286180
92. ఖాత లింబాద్రి, వన్నెల్(బి). 7036176057
93. జీవీవీఎస్ఎన్. ప్రసాద్, వర్ని. 9441801737
94. కె. శంకర్‌గౌడ్, అయిలాపూర్. 9490901309
95. గుంచెట్టి విఠల్, భైంసా. 9440086765
96. దాసరి గణేష్, బోర్గాం(పి). 8886439019
97. ఇత్తడి ప్రవీణ్, తాడ్వాయి. 8096839741
98. సుచరిత, నిజామాబాద్. 970326662
99. జి. మోహన్, ఆర్మూర్. 9908400499
100. కె. నరేష్, ఆర్మూర్. 9440023408













కన్సోలేషన్ బహుమతుల డ్రాలో పాల్గొన్న పాఠకులు

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- అనుమతులు లేకుండా ఇసుక రవాణా
- నామ మాత్రంగా జరిమానాలు.. పట్టించుకోని అధికారులు
- రాత్రీ పగలు లేడా లేకుండా ట్రాక్టర్లు, టిప్పర్లలో తరలింపు



గుండారం పెద్దవాగు లోంచి ఇసుక తరలిస్తున్న దృశ్యం

రాజంపేట, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండల కేంద్రానికి కొద్ది దూరంలోనే ఉన్న గుండారం, ఎల్లారెడ్డిపూర్ తండా, నడిమితండా గ్రామాల పరిధిలో గల పెద్దవాగు నుంచి ఇష్టారాజ్యాంగ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేపడుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా రోజు ట్రాక్టర్ల, టిప్పర్ల ద్వారా ఇసుక తరలిపోతోంది. ఇసుక రవాణాతో భూగర్భ జలాలు పడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లు టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తున్న వాహనాలను ఎక్కువగా మైనర్‌లే నడుపుతున్నారు. స్పీడ్‌తో వస్తున్న ఇసుక వాహనాలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైనర్లు ఇసుక వాహనాలు నడుపుతున్నా పట్టించుకునేవారే లేరని వాపోతున్నారు. ఎవరైన అక్రమ ఇసుక రవాణాపై ఫిర్యాదు చేస్తే రెవెన్యూ పోలీసుశాఖ తనిఖీలు చేసి ఇసుక వాహనాలు స్వాధీనం చేసుకుని నామమాత్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక తవ్వడం వల్ల భూసారం తగ్గిపోవడంతో ఇసుక తవ్వకాల వల్ల రైతులకు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ కొందరు వ్యాపారం చేస్తున్నారు. అక్రమంగా ఇసుకతో దందా చేయడం వల్ల భూసారం తగ్గి వర్షాలు అధికంగా పడ్డప్పుడు భూమి కోతకు గురవుతుందని తద్వారా భూమిలో సారం తగ్గిపోవడం వల్ల పంటలు పండకపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు పట్టపగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. అధికారులు దృష్టి పెట్టకపోవడంతో కొందరు ఇసుక అక్రమ వ్యాపారులు దర్జాగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండలంలోనే కాకుండా మండలం దాటి వేరే జిల్లా వేరే మండలాలకు ఇష్టారాజ్యాంగా ఇసుక తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటాం

• సతీష్‌రెడ్డి, తహసీల్దార్

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే రెవెన్యూ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటాం. ఇసుకను తరలిస్తే ఎవరైన సరే ఉపేక్షించేది లేదు. పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

జాతరకు ముస్తాబైన ప్రభుస్వామి ఆలయం

• 26 నుంచి జాతర ఉత్సవాలు

లింగంపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయ్యపల్లి ప్రభుస్వామి జాతర ఉత్సవాలు బుధవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యుడు శంకరప్ప తెలిపారు. ఉత్సవాల కోసం ఆలయాన్ని ముస్తాబు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఎంతో మహిమాన్వితమైన స్వయంభూ లింగంగా వెలసిన చారిత్రక ఆలయం ప్రభుస్వామి ఆలయం. స్వామి వారిని దర్శించుకునేందుకు మహారాష్ట్ర, కర్నాటక, రాష్ట్రాలతో పాటు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. 26న ఎండ్ల బండ్ల ప్రదర్శన, 27 రథోత్సవంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వారు తెలియజేశారు.



జాతరకు ముస్తాబైన ప్రభుస్వామి ఆలయం (ఇన్‌సెట్‌లో మూలవిరాట్టు)



పోతాయిపల్లిలో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం

లింగంపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పోతాయిపల్లిలో సోమవారం పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణాన్ని ముదిరాజ్‌లు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులుకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి



డోంగ్లీలో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మద్నూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఎండలు మండిపోతున్నాయని ప్రజలు వడదెబ్బ నుంచి అప్రమత్తంగా ఉండాలని డోంగ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రీలేఖ సూచించారు. సోమవారం పీహెచ్‌సీ పరిధిలో ప్రజలకు, వైద్య సిబ్బందికి వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించారు. అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వడదెబ్బతో అనారోగ్యం పాలవకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఎండలో పని చేసే వారు ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పని చేయాలని సూచించారు. తీవ్రమైన ఎండ వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.


పిట్లంలో ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

పిట్లం మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికినారు.సోమవారం బాన్సువాడలో ఇఫ్తార్ విందుకు పిట్లం మీదుగా బాన్సువాడ వెళ్తున్న ఎమ్మెల్సీకి చత్రపతి శివాజి కూడలి వద్ద మాజీ ఎంపీపీ కవిత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి, భారీ గజమాలతో, శాలువాలతో సన్మాణం చెశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, విజయ్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, నవీన్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ


ప్రశాంత్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

భిక్కనూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మాజీ విండో ఉపాధ్యక్షుడు తిప్పని ప్రశాంత్ తండ్రి అశోక్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రశాంత్‌ను ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయాగౌడ్, నాయకులు రాములు, మందలింగం, వడ్ల బ్రహ్మాచారి, సురేష్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నర్సింలు, బండి శ్రవణ్‌గౌడ్, వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: మండలంలోని అంబారి పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సిరికొండ శంకర్ తండ్రి మరణిం చాడు. ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ శంకర్‌తో పాటు ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సలీం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజేందర్, దోమకొండ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, మండల ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, నాయకులు నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీపై పరికరాలు

దోమకొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సబ్సిడీపై పరికరాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారిణి మణిదీపిక సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనరల్, ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు మాత్రమే అని తెలిపారు. పనిముట్లు అవసరమైన రైతులు సంబంధిత క్లస్టర్ ఏఈవోలు క్రిష్ణారెడ్డి(దోమకొండ) మాన్యూష(అంబార్‌పేట)ల వద్ద దరఖాస్తులు ఇవ్వాలన్నారు. కావాలసిన ఫారాలు ఆధార్‌కార్డు, పట్టాపాస్‌బుక్, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ట్రాక్టర్ ఆర్‌సీ దరఖాస్తుకు జత చేయాలని సూచించారు. మార్చి 31లోగా ఏఈవోలకు అందజేయాలన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు పరికరాల పంపిణీ


దివ్యాంగ విద్యార్థులకు పరికరాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భవిత భవన్‌లో సోమవారం మండల విద్యాధికారి నాగేశ్వర రావు దివ్యాంగ విద్యార్థులకు సెల్‌ఫోన్, హ్యాండ్ స్టిక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరికరాలు దివ్యాంగ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీ వెంకటపద్మ, అనిల్ తదితరులున్నారు.

అడ్లూర్ ఎల్లారెడ్డి వీడీసీ చైర్మన్‌గా సత్యం

సదాశివనగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షునిగా ముదాం సత్యం, ప్రధానకార్యదర్శిగా గంగాసాని సాగర్ రెడ్డి ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ సంవత్సరకాలం గ్రామ ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించినందుకు గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

దోమకొండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు కంది రాజయ్య, ఉపాధ్యక్షులు కమ్మరి శ్రీనివాస్, ఆరేపల్లి రమేష్, కార్యదర్శి బాలచంద్రం, శ్రావణ్, ఉప కార్యదర్శి సిద్దరాములు, నరహరి క్యాషియర్ ఆచారి వెంకట్, ఉపక్యాషియర్ కాళిదాస్, శేఖర్, సలహాదారులు కమ్మరి రమేష్, లింబాద్రి, ముత్యం, వడ్ల రమేష్‌లను ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు.

మిషన్ భగీరథ నీటిని సరాఫరా చేయాలి

కామారెడ్డిటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 18 వ వార్డు భవాని నగర్‌లో మిషన్ భగీరథ నీటిని విడుదల చేయాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందించారు. 4 సంవత్సరాల క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్‌లు వేసి ఇంటింటికి కుళాయి కనెక్షన్‌లు ఇచ్చి ఒక రోజు మాత్రమే నీటిని అందించారని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఎండకాలంలో భూ గర్భ జలాలు ఎండిపోయి ప్రైవేట్ ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేయడం జరు గుతుందని వెంటనే మిషన్ భగీరథ నీరు నిత్యం సరాఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తామని కాలనీవాసులు తెలిపారు.

సలాబత్‌పూర్ ఆలయ కమిటీ ఏర్పాటు


రాం పటేల్

మద్నూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ దేవాలయం ఆంజనేయ స్వామి ఆలయానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గత ఏడాది నుంచి ఖాళీగా ఉన్న ఆలయానికి కమిటీ ఎంపిక చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఆలయ అధ్యక్షులుగా రాం పటేల్ (పెద్ద శక్కర్గ), సభ్యు లుగా ఉష్కల శ్రీనివాస్, తోట నాగనాథ్, కుశాల్ రావు, పండరి పటేల్, కైలాష్ కాకాని, రామస్వామి లక్ష్మీబాయిలను సభ్యులుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ ఆలయం ఎండోమెంట్ పరిధిలో నడుస్తున్నందున ఎండోమెంట్ ఆధ్వర్యంలోనే కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఎంపికైన రామ్ పటేల్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు శాయ శక్తిగా కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఆలయ చైర్మన్ పదవి ఇచ్చినందుకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ల మంజూరు

మద్నూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద ప్రభుత్వం నాలుగు, 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేసినట్లు బాన్సువాడ డీఈ గంగాధర్ వెల్లడించారు. సోమవారం మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లను ఆయన ప్రారంభించారు. వేసవి కాలంలో విద్యుత్ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఏ గ్రామంలోనైనా విద్యుత్ సమస్య ఉన్నట్లయితే విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఈ సంజీవరావు, మండల ఏఈ గోపికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు

అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలి

● కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్


పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

కామారెడ్డిటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌అన్నారు. సోమవారం జిల్లా పోలీసు, విద్యావైద్య,ఎక్సైజ్, వ్యవసాయ, డ్రగ్స్ నియంత్రణ, అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో యాంటి డ్రగ్స్ కమిటిలను వేయడం జరిగిందని పాఠశాలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చిన్నారులకు క్విజ్, వ్యాస, ఉపన్యాస పోటిలను నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల ప్రలోభాలకు గురైన వారికి కౌన్సిలింగ్, ట్రీట్మెంట్ ఇచ్చేందుకు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సదుపాయం ఉందని దానిని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు, అటవీశాఖ అధికారులు గంజాయి సాగు జరగకుండా చూడాలని అన్నారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఎస్పీ రాజేష్ చంద్ర జిల్లాలో ఈ సంవత్సరం వరకు 05 గంజాయి కేసులను నమోదుచేయడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు, ప్రతీఒక్కరు దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తువైపు ముందుకుసాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేరప్రవృత్తి వైపు దారి తీస్తుందన్న విషయం గమనించాలని తెలిపారు. చెడు అల వాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. జిల్లాలో కల్లు దుకాణాలపై ప్రత్యేక నిఘా పెట్టి ఫుడ్‌సెప్టి, డ్రగ్ ఇన్స్‌పెక్టర్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, పోలీసుడిపార్ట్‌మెంట్, సంబంధిత డిపార్మెంట్లు కలిసి కల్లుదుకాణాలు చెకోచేసి వాటిని శాంపుల్ సేకరించి ల్యాబ్‌కు పంపాలని వచ్చిన రిపోర్టుల ఆధారంగా అల్ఫాజోలం గుర్తించినట్లయితే కేసులు నమోదుచేయాలని ఎస్పీ తెలిపారు. ఎవరైన నిషేధిత మాదక ద్రవ్యాల సమాచారాన్ని తెలిపితే వారి వివరాలు గొప్యంగా ఉంచి ఆ వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే 87126 86133 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1908కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం యాంటి డ్రగ్స్‌కి సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు.ఈ సమా వేశంలో ఏఎస్పీ చైతన్యరెడ్డి, ఆర్‌టీఓ శ్రీనివాస్‌రెడ్డి,డీఈవో రాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హన్మంత్‌రావు, డీఏఓ తిరుమలప్రసాద్, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మానిటరింగ్ సెల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

తాగునీటి సమస్యల పరిష్కారానికి
మానిటరింగ్ సెల్ ఏర్పాటు

కామారెడ్డిటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి వెంటనే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మానిటరింగ్ సెల్‌కు వివ రించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం మానిటరింగ్ సెల్‌ను ఆయన పరిశీలించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య తలెత్తినప్పుడు వివరించేందుకు మానిటరింగ్ సెల్ నంబర్ 99087 12421కు కాల్ చేయాలని తెలిపారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందని ఈ సెల్ ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సమస్య నమోదు చేసుకుని ఆయా ప్రాంతాల అధికారులకు తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీపీఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

మదన్ మోహన్‌రావు
సహాయంతోనే గ్రామాల్లో అభివృద్ధి

● కాంగ్రెస్ మండల నాయకుడు శంకర్ నాయక్

రామారెడ్డి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహాయంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకుడు శంకర్ నాయక్ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం గూగుల్ తండా గ్రామంలో సోమవారం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు నేపథ్యంలో గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఎన్‌ఆర్ఇజిఎస్ పథకం ద్వారా 15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్, శంకర్ నాయక్ వీర్ సింగ్ నాయక్, సురేందర్ నాయక్, వసంత నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, కారోబర్ గంగారాం పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల అందజేత

రాజంపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని బల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని ముస్లింలకు రంజాన్ కిట్ల అందజేశారు. ఈ సందర్భంగా బల్లఆంజనేయులు కుమారుడు బల్లసాయి మాట్లాడుతూ 20 ఏళ్ల నుంచి రంజాన్ పండుగకు రంజాన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవి, భాస్కర్,ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రమ పద్ధతిలో మందులు వాడితే
క్షయవ్యాధిని నయం చేయొచ్చు: డీఎంహెచ్‌వో

కామారెడ్డిటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): క్రమపద్ధతిలో మందులు వాడితే క్షయ వ్యాధిని నయం చేయవచ్చని డీఎంహెచ్‌వో చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రతి క్షయవ్యాధిగ్రస్తునికి విధిగా మం దుల పంపిణీ, క్షయ పోషణ భత్యం అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. గ్రామ స్థాయిలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించాలని తెలిపారు. క్షయవ్యాధి మందులు వాడితే తగ్గిపోతుందని భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం క్షయ నివారణ కార్యక్రమంలో పనిచేసే సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశాంసపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పీఓలు రాధికారాణి, శిరీష,శోభ, డెమో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన

లింగంపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంగళవారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గుతో బాధ పడుతున్నావారు, సాయంత్రం పూట జ్వరం ఉన్నవారు, అధిక బరువుతగ్గుతున్న వారు, నీరసంగా ఉండే లక్షణాలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మందులు వాడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు సూచించారు.

లింగంపేట పెద్దవాగు సమీపంలో
ఎలుగు బంటి సంచారం


లింగంపేట పెద్దవాగు సమీపంలో సంచరిస్తున్న ఎలుగుబంటి

లింగంపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్ద వాగు సమీపంలోని గంగమ్మ గుట్ట వద్ద ఎలుగు బంటి సంచరించడంతో మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సోమవారం గుట్టపై ఎలుగు బంటి కనిపించడంతో ఆ ప్రాంతంలో సంచరించే ప్రజలు, రైతులు, గ్రామస్థులు భయ పడుతున్నారు. మండల కేంద్రానికి సమీపంలో ఎలుగు బంటి సంచరించడంతో గ్రామ సమీపంలోని ప్రజలు రైస్‌మిల్‌ల కూలీలు, ఆయా కాలనీలకు చెందిన వారు ఎక్కడ ఇంటి వద్దకు వస్తుందోనని భయపడుతున్నారు. అటవిశాఖ అధికారులు స్పందించి వెంటనే ఎలుగు బంటిని బందించి అడవిలో వదిలివేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కుక్కల దాడిలో 18 గొర్రెల మృతి

ఎల్లారెడ్డి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మేతకు వచ్చిన గొర్రెలపై రేసు కుక్కలు ఆకస్మాత్తుగా దాడి చేయడంతో 18 గొర్రెలు మృత్యువాత పడిన ఘటన వెల్లుట్ల పేటలో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలం వెల్లుట్లపేట గ్రామానికి చెందిన కొరివి నారాయణ సోమవారం ఉదయం సమయంలో తన గొర్రెలను తీసుకుని గ్రామ శివారులో మేతకు తీసుకువెళ్లాడు. శివారులోని కొట్టాల కర్రే సాయన్నకు చెందిన బావి కట్టు కాలువ వద్ద మేత మేస్తున్న గొర్రెలపై సమీపంలోని అటవీ ప్రాంతం ఉంచి గుంపుగా వచ్చి మీద పడిన రేసు కుక్కలు దొరికిన గొర్రెలను దొరికినట్లుగా కొరికి, చంపి తినేసి గొర్రెల మిగతా శరీర భాగాలను ఎక్కడ పడితే అక్కడ పడేసి తిరిగి అడవిలోకి వెళ్లిపోయాయి. దాడిలో మృతి చెందిన 18 గొర్రెల విలువ సుమారు రెండు లక్షలపై చిలుకు ఉంటుందని, తనకు అధికారులు నష్ట పరిహారం ఇప్పించాలని బాధితుడు కొరివి నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

గాంధారి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్ గడ్డ గ్రామంలో సోమవారం సాయంత్రం విద్యుదాఘాతంతో శ్రీను (35) అనే రైతు మృతి చెందాడు. పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ మీద వైరు పొయిందని ఎల్‌సీ తీసుకుని వైరు పెడుతుండగా రిటర్న్ ఎల్‌సీ అడగకముందే విద్యుత్ సరాఫరాచేయడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు గ్రా మస్థులు తెలిపారు. ఇదే సమయంలో మరో రైతు ఎల్‌సీ తీసుకుని రిటర్న్ అడగడంతోనే విద్యుత్ అధికారులు మరిచి రిటర్న్ విద్యుత్ అందించారని తెలిసింది. రైతు మృతిచెందగానే గ్రామస్థులు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. విద్యుత్ అధికారులు వచ్చేదాకా మృతదేహాన్ని తీసే పరిస్థితి లేదని పొతంగల్ కలాన్ సబ్‌స్టేషన్ వద్ద మృతదేహాన్ని తరలించి నట్లు గ్రామస్థులు తెలిపారు.

ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రేపు జాబ్ మేళా

ఎల్లారెడ్డి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 26న ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 నుంచి 2024 వరకు బీఎస్సీలో కెమిస్ట్రీ సబ్జెక్టుతో పూర్తి చేసుకున్న విద్యార్థులతో పాటు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఈ నెల 26న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరుకావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెలంగాణ భవన్‌లో ఇఫ్తార్ విందు

● హాజరైన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంకే ముజీబుద్దీన్

కామారెడ్డి టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంకే ముజీబుద్దీన్ హాజర య్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ హోంమంత్రి మహ్మద్ అలీలు ఇఫ్తార్ విందు సంద ర్భంగా ముజీబొద్దిన్‌కు పండ్లను అందించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల పాటు నిష్టత ఉపవాసం ఉండి ప్రార్థనలు నిర్వహించడం గొప్ప విషయమని కేటీఆర్ తెలిపారని ముజీబొద్దీన్ పేర్కొన్నారు.

కామారెడ్డిలో..

కామారెడ్డిటౌన్: పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్‌లో ఓల్డ్ సిటీ యూత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఇలియాస్ హజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో ముస్లిం సోదర, సోదరీమణులకు, యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్ర భుత్వం నిరుద్యోగుల సహకారంతో అధికారంలోకి వచ్చిందని వారికి ఉ ద్యోగాలు ఇచ్చేందుకు ఏ అవకాశాలు ఉంటే వాటిని ఉపయోగిస్తు ఉద్యో గ భర్తీ చేపడుతుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్నిరంగాల్లోను తెలంగాణ పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భావించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సామాజిక వర్గానికి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడెం శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, మాజీ కౌన్సిలర్‌లు అంజద్ తదితరులు పాల్గొన్నారు.


ముజీబొద్దిన్‌కు పండ్లను తినిపిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఇలియాస్‌కు పండ్లు అందిస్తున్న నాయకులు

విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలి


ఎన్ఎస్ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు

నాగిరెడ్డిపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చు కోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాజేందర్ నగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన అగ్రికల్చర్ బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మండలంలోని పోచారం గ్రామంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ ఎస్) ప్రత్యేక శిబిరం ద్వారా వారం రోజులపాటు వివిధ సేవ కార్యక్రమాలను నిర్వహించి వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం కార్యక్రమం ముగింపు సందర్భంగా గ్రామంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తుండడం ఎంతో అభినందనీయమన్నారు. వారం రోజులపాటు పోచారం గ్రామంలోని ప్రజలకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో రోడ్లను శుభ్రపరిచారు. గ్రామంలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నిషేధం, మట్టి నమూనా ,భూసార పరీక్షలు, ఎరువుల వినియోగం, మత్తు పదార్థాల నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక పాఠశాలలో ఉన్నత విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక వైద్యాధి కారులచే గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్తులకు వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎల్‌పిఓ సురేందర్, పోచారం మాజీ సర్పంచ్ విజిత, మాల్తుమ్మెద ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ పీవోలు డాక్టర్ శివాని, డాక్టర్ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, 127 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు

రాజ్యాంగాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నాయి

● కాంగ్రెస్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షుడు కత్తి వెంకటస్వామి



మాట్లాడుతున్న కత్తి వెంకటస్వామి

కామారెడ్డిటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్‌ను అవమానిస్తు రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు వ్యవహరిస్తున్నాయని ఈ విషయాన్ని ప్రతీ కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ ఓబీసీ జాతీయ ఉపాధ్యాక్షుడు కత్తివెంకట స్వామి తెలిపారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శుభం కన్వెక్షన్ హాల్‌లో జైబాపు- జైభీమ్ - జైసంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను ఆయనపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, జుక్కల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరేష్‌యాదవ్, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - ఫైర్
ప్రియా 70 - పెళ్లికాని ప్రసాద్
ప్రియా 35 - ఛావా

బాన్సువాడ

మహేశ్వరి - కోర్ట్
వెంకటేశ్వర - షణ్ముఖ

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

